


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 238, పేజీలు - 08

గురువారం, జనవరి 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## తిరుపతిలో వైకుంఠ ద్వార టికెట్ల కోసం తొక్కిసలాట

- ఆరుగురు భక్తులు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- తిరుపతిలోని విష్ణు నివాసం రామానాయుడు స్కూల్ ప్రాంతాల వద్ద ఘటన
- తీవ్ర గాయాలైన పలువురిని రుయా ఆసుపత్రికి తరలింపు
- గందరగోళంగా రుయా ఆస్పత్రి ఎమర్జెన్సీ ప్రాంగణం
- శరవేగంగా చికిత్స అందిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)**

తిరుమల వైకుంఠ ద్వార దర్శన టికెట్ల జారీలో అపశృతి చోటుచేసుకుంది. వైకుంఠ దర్శనం టికెట్ల కోసం భక్తులు ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య ఆరుగురికి చేరింది. టికెట్ల కోసం భక్తులు పెద్ద ఎత్తున రావడంతో టీటీడీ, సిబ్బంది పద్మావతి పార్క్ నుంచి క్యూలైన్ లోకి వారిని ఒక్కసారిగా వదిలారు. దీంతో శ్రీనివాసం, బైరాగి పట్టడా, సత్యనారాయణపురం కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున తొక్కిసలాట జరిగింది, ఈ తొక్కిసలాటలో తమిళనాడుకు చెందిన మల్లికాతో సహా పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు దీంతో వారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మల్లికా అనే మహిళను ముందుగా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతరం రుయాకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. తొక్కిసలాటలో గాయపడిన మిగిలిన వారిని రుయా ఆసుపత్రుకి తరలించారు. రుయాలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు భక్తులు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగు చేరింది అయితే తాజాగా స్విమ్స్ లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మృతుల సంఖ్య ఆరుకు చేరింది పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.తిరుపతిలోని ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా గురువారం ఉదయం 5 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. అయితే, టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలివచ్చారు. కాగా, ఒక దర్శన టికెట్ల సెంటర్ గేట్లు డీఎస్పీ ఓపెన్ చేయడంతోనే ఒక్కసారిగా భక్తులు రావడంతో తొక్కిసలాట చోటు చేసుకుందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఒకరు అస్వస్థతకు గురికావడంతో వారిని బయటకు తరలించేందుకు గేట్ ఓపెన్ చేయడంతో ఒక్కసారిగా భక్తులంతా దూసుకురావడంతో ఈ తొక్కిసలాట ఘటన జరిగినట్లు సమాచారం. తొక్కిసలాటలో గాయపడిన బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి చెందారు తీవ్రంగా కలిసి వేచిందన్న సీఎం చంద్రబాబు ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం జారీ చేశారు గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.






## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

- క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్): సిఎం రేవంత్ రెడ్డిని ప్ర ముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాద పూర్వ కంగా కలి శారు. స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలు అభినంద ేనీయ మని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొ న్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్స హించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకో వడం శు భ పరిణామని గోపీచంద్ అభి ప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

## వ్యాపార దృష్టితో చూడొద్దు

ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు




**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.రెండు లక్షల కోట్లకుపైగా

# ప్రాజెక్టులకు శ్రీకారం

### - ప్రారంభించిన ప్రధాని మోడీ

**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం విశాఖ పర్యటనలో భాగంగా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను మరో ఎత్తుకు చేర్చుతూ రూ.రెండు లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.. విశాఖ సభలో వర్చువల్‌గా వీటిని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇందులో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ విలువే రూ.1.85లక్షల కోట్లు. రహదారులు, రైల్వే పనుల అంచనా రూ.19.5 వేల కోట్లు. వీటితోపాటు మరో 10కి పైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసారు. అలాగే.. కొత్తగా నిర్మించిన, విస్తరించిన ఆరు రహదారులు, రైల్వే లైన్లు జాతికి అంకితం చేసారు. ప్రధాని మోదీ విశాఖ సభా వేదికగా 12కు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ఆరుకు పైగా రహదారులను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పనుల విలువ దాదాపు రూ. రెండు లక్షల కోట్ల పైమాటే. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. 57 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టును 1,600 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు.

2లో..



## కెటిఆర్‌కు హైకోర్టులో

# మరోమారు చుక్కెదురు

- లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
- కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన

2లో..





# మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం రావాలి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- బస్తర్ మృతుడు చంద్రకార్ కు నివాళి




**పెద్దపల్లి** మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నివాళులర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్థర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వా మ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వా మ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళులర్పిం చారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రూ.రెండు లక్షల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం

అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన, కృష్ణపట్నానికి సంబంధించిన ఇండస్ట్రియల్ నోడ్, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన.,ఆదోని పట్టణం నుంచి ఎన్‌హెచ్–167ను కలుపుతూ బైపాస్ రహదారి, కొండమోరు నుంచి పేరేచర్ల రహదారి విస్తరణ, సంగమేశ్వరం నుంచి ఆత్మకూరు వరకు రహదారి విస్తరణ, వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఎన్‌హెచ్–440 నాలుగు లేన్లకు విస్తరణ,ఎన్‌హెచ్–516 నుంచి పాడేరు బైపాస్ రహదారి నిర్మాణం,గుంటూరు నుంచి బీబీ నగర్ వరకు రైల్వే లైన్ డబ్లింగ్,మహబూబ్ నగర్ నుంచి కర్నూల్ మీదుగా డోన్ రైల్వే లైన్ డబ్లింగ్,గుత్తి–పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్, రూ. 19,500 కోట్ల విలువైన రహదారులు, రైల్వే ప్రాజెక్టులు.. ఇంకా ఇతర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆయన రాష్ట్రాని రావడం ఇదే మొదటిసారి. ప్రధాని వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 1.5 లక్షల మందిని సమీకరించారు. సభ వేదికపై మోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయకుమార్ ఉన్నారు. ప్రధానికి కుడి వైపున గవర్నర్, ఎడమ వైపున ముఖ్యమంత్రికి సీట్లు కేటాయించారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబు ప్రసంగించిన తరువాత ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలు ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ప్రధాని ప్రసంగాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అనువదించారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## చెట్టుకు ఢీకొట్టిన లారీ..
## క్లీనర్ మృతి..డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ చెట్టు మధ్యలో డ్రైవర్ క్లీనర్ ఇరుక్కొని దాదాపు మూడు గంటలు నరకయాతన అనుభవించారు. మండలం మాందాడిపల్లి గ్రామ సమీపం లో బుధవారం తెల్లవారుఝామున ప్రమాదం జరిగింది. మూడు గంటల పాటు పోలీసులు, ఫైర్ సిబ్బంది, గ్రామస్తులు కష్టపడి ఇద్దరినీ బయటికి తీసారు. ఘటనలో కి క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ పరిస్థితి విషమం గా ఉండడం తో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.కృష్ణ జిల్లా నుండి గుజరాత్ కు లారీ వెళుతుంది. డ్రైవర్ విజయవాడ కు చెందిన షేక్ బాబా గా గుర్తించగా క్లీనర్ వివరాలు తెలియాల్సి ఉంది.

## చిన్న కాళేలేశ్వరం కెనాల్ పనులను అడ్డుకున్న రైతులు

**జయశంకర్ భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎలికేశ్వరం లో నిర్వహిస్తున్న చిన్న కాలేశ్వరం గ్రావిటీ కెనాల్ పనులను రైతులు నాలుగో రోజు అడ్డుకున్నారుదీంతో పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జెసిబి ద్వారా కెనాల్ తోడే క్రమంలో జెసిబి ముందు పడుకొని నిరసన తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పోలీసుల పహారా పెట్టి పనులను నిర్వహిస్తున్నారు. పోలీసులు పొలాల్లో భారీగా మోహరించారు. ఎలికేశ్వరం గ్రామంలో భారీగా పోలీసులు మోహరించడంతో రైతులకు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అధికారులు మాత్రం గతంలోనే సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించామని చెబుతున్నారు. రైతులు మాత్రం గత సర్వే ఇప్పటి సర్వేకు చాలా తేడా ఉందని అంటున్నారు. అన్యాయంగా మా భూములను రాక్కుంటున్నారని ఆవేదన చెందారు. .

## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో
## అప్పుడే పుట్టిన బాబు మృతి

**దేవరకొండ** దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందడం అందోళనకు దారి తీసింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా కు చెందిన మూడావత్ రాహుల్ భార్య నందిని మంగళవారం మధ్యాహ్నం పురిటినొప్పులతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది.సాధరణ కాన్పు కోసం డాక్టర్లు వెయిట్ చేయించారు. రాత్రి 10 గంటల సమయంలో ఒక్కసారి నొప్పులు ఎక్కువ కావడంతో మొదట నార్మల్ కాన్పు చేసే ప్రయత్నంలో భాగంగా విఫలం కావడంతో ఆపరేషన్ చేశారు.బాబు ఉమ్మనీరు బాగా తాగాడని పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించాలని డాక్టర్లు సూచించారు.తల్లిబిడ్డలను తరలించే సమయంలో మార్గమధ్యంలో బాబు మృతి చెందాడు. బాబు మృతదేహంతో ఆసుపత్రి చేరుకున్న బంధువులు..వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే అప్పుడే పుట్టిన బాబు మృతి చెందాడని ఆరోపించి అందోళనకు దిగారు.పోలీసులు ఆసుపత్రి వారిని సముదాయించారు.

## సంతోష్ నగర్‌లో ట్రాఫిక్
## అవగాహనా కార్యక్రమం



**హైదరాబాద్** ట్రాఫిక్ భద్రతా మాసోత్సవాల సందర్భంగా సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ఐ.ఎస్ సదన్ చౌరస్తా నుంచి మాతృ శ్రీ కాలేజ్ వరకు విద్యార్థులతోచేపట్టిన అవగాహన ర్యాలీని ట్రాఫిక్ ఆడిషనల్ సీపీ శివ ప్రసాద్ ప్రారంభించారు.. ర్యాలీ లో విద్యార్థులు ప్లే కార్డులు పట్టుకొని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆడిషనల్. సిపి మాట్లాడుతూ రహదారి ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని తెలిపారు..వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రమాదాలను నివారించాలని కోరారు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని.. మన ప్రాణాలతో పాటు... ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ చంద్ర కుమార్. సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింహ నాయక్ పాల్గొన్నారు..

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ కుటుంబంపై బురద చల్లడం తప్పుడు కేసులు పెట్టడం రేవంత్ రెడ్డి టార్గెట్. అహర్నిశలు కష్టపడి హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి చాటిచెప్పింది కేటీఆర్. అభివృధి చేయడం మానేసి ఆరోపణలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసుపై ఏసీబీ దర్యాప్తు జరుగుతుంది. డైవర్షన్ పాలిటిక్స్ నిదర్శనం బిజెపి కాంగ్రెస్ పోట్లాట. పోలీసుల సమక్షంలో బీజేపీ వాళ్ళపై కాంగ్రెస్ దాడులు , కాంగ్రెస్ వాళ్ళపై బిజెపి దాడులు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టినాన బిఆర్ఎస్ పార్టీ భయపడదు. కెటిఆర్ ఎసిబి, ఈడి విచారణకు హాజరౌతారు. నిజాయతీగల్లా నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా బయటికి వస్తాడని అన్నారు.

## సామాన్యభక్తులకు
## ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

- మూడు వేల సిసి కెమెరాలో నిఘా - టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల** తిరుమలలో అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వైకుంఠ ద్వార దర్శనం గూర్చి మాట్లాడుతున్నారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ అని ఏర్పాట్లు చేసింది. 10 తేదీన ఉదయం 4:30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం అవుతాయి. వైకుంఠ ఏకాదశి రోజు ఉ 8 గంటలకు సర్వదర్శనం ప్రారంభం అవుతుంది. టికెట్లు,టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి ఇస్తాం. 10 తేదీన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్వర్ణ రథం ఊరేగింపు వుంటుంది. అన్ని ప్రత్యేక దర్శనాలను పది రోజులు రద్దు చేశాం. టికెట్లు లేని భక్తులు తిరుమలకు వచ్చి ఇబ్బందులు పడకూడదని విజ్ఞప్తి చేసారు. సామాన్య భక్తులకు ఎక్కువ సంఖ్యలో దర్శనాలను కల్పించేందుకు సిఫార్సు లేఖల దర్శనం రద్దు చేశాం. వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యభక్తులకే పెద్దపీట వేస్తాం. సీఎం అదేశాల ప్రకారం సామాన్యభక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసాం. మైసూరు నుంచి వచ్చిన నిపుణులతో చేసిన పుష్పాలంకరణలు ఈసారి ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తాయి. 3 వేల సిసి కెమరాలతో నిఘా ఏర్పాటు చేసాం. గోవిందమాల భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు ఉండదు....అందరు భక్తులతో కలిసి ఎస్ఎస్డి టోకన్లు తీసుకొని వైకుంఠద్వార దర్శనాలకు రావాలని విజ్ఞప్తి. టోకన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతించరని...కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తులను ఎవరు ఆపరు...ఆపలేరు. అసత్య ప్రచారాలు, అపోహలు నమ్మవద్దని భక్తులను కోరుతున్నా. హెచ్ఎంపివి అనే కొత్త రకమైన వైరస్ ప్రబలుతున్న నేపధ్యంలో ...భక్తులు మాస్క్ లాంటి స్వీయ జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేసారు.

## మున్సిపల్ కమిషనర్‌పై పెట్రోల్ బంక్ యజమాని దాడి

**అమరావతి** నంద్యాల మున్సిపల్ కమిషనర్ పై పెట్రోల్ బంక్ యజమాని దాడి చేసిన ఘటనపై మంత్రి నారాయణ ఆరా తీసారు. దాడి ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. బుధవారం ఉదయం కమిషనర్ నిరంజన్ రెడ్డి పై పెట్రోల్ బంక్ యజమాని దాడి చేసాడు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఎపి మంత్రి భేటీ

**న్యూఢిల్లీ** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి రాం ప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. పలు అంశాలను కేంద్రం దృష్టి కి తీసుకెళ్లి పరిష్కారానికి సహకారం కోరారు. సుమారు 45 నిమిషాలు రవాణా అంశాలపై కేంద్ర మంత్రితో రాంప్రసాద్ రెడ్డి సుదీర్ఘ చర్చ జరిపారు. కడప నుండి రాయచోటి వరకు 4 లేన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజంపేట – రాయచోటి – కదిరి రహదారి – రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారి జాతీయ రహదారిగా మెరుగుపరచండి. రాయచోటిలో రోడ్ల విస్తరణ గ్రామాలు, మండల కేంద్రాలు, జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీని సులభతరం చేసేందుకు సెంట్రల్ రోడ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా పనులకు అనుమతులు కోరారు.

## మందు బాబులకు
## షాకింగ్ న్యూస్

- తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేత

హైదరాబాద్ జనవరి 8
మందు బాబులకు షాకింగ్ న్యూస్ ఇది. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది.

బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ధ్వారా తెలిపింది.కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది. నిజానికి తెలంగాణ రాష్ట్రంలో బీర్ల అమ్మకాలను పరిశీలిస్తే కింగ్ ఫిషర్ బ్రాండ్స్ 60 నుంచి 70 శాతం అధికంగా విక్రయం అవుతున్నట్లు తెలిపింది.

## త్వరలో జీపీ కారోబార్ సిబ్బంది మహాసభ

**హైదరాబాద్** రాష్ట్ర కోర్ కమిటీ నిర్ణయం మేరకు 20వేల మందితో రాష్ట్ర గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి హైదరాబాదులో త్వరలో మహాసభ నిర్వహించబోతున్నట్లు తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తెలిపారు. దీనికి పెద్దఎత్తున సిబ్బంది తరలిరావాలని ఆయన కోరారు. మన బలం బలగం చూసి మన జీవితాలతో ఆటలాడుకున్న వారికి గుణపాఠం నిలవాలని పిలుపునిచ్చారు

## దివ్యాంగుల అభ్యున్నతికి
## సంపూర్ణ సహకారం అందిస్తాం

**పెద్దపల్లి ప్రతినిధి:** దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు, ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగుల ను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ? చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో బిజెపి నాయకుల ఆందోళన

బిజెపి రాష్ట్ర కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ ములుగు లో బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ములుగు టౌన్ లో ర్యాలీ నిర్వహించారు. ములుగు ఏరియా ఆస్పత్రి ముందు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను చింపేసారు. ఈ నేపధ్యంలో పోలీసులు, బిజెపి నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు భారీగా మోహరించారు. మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయము ముట్టడించేందుకు బిజెపి నాయకులు ప్రయత్నించారు.

## కోర్టులపై నమ్మకం వుంది

**కరీంనగర్** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాట్ కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ను బొంద పెట్టాలనే కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అధికారం ఉందని ఎన్ని కేసులు అయినా పెట్టొచ్చన్నారు.న్యాయస్థానంపై నమ్మకం ఉందని, కేటీఆర్ కడిగిన ముత్యాల బయటకు వస్తారని స్పష్టం చేశారు.

కరీంనగర్ లో మేయర్ సునీల్ రావు తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వేధింపులు చిన్నప్పటి నుంచి చూస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ఏ వ్యక్తి కేసులకు భయపడరు.. పారిపోరని తెలిపారు. టిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం...ఆరోజు భయపడి పారిపోతే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ రక్తంలో భయం లేదని, తెలంగాణ కోసం ఎలా పోరాడామో.. ప్రజల రక్షణ, తెలంగాణ అభివృద్ధి కోసం అలానే పోరాడుతామన్నారు. కరీంనగర్లో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 10 ఎకరాల భూమి కేటాయించామని, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడిని కలిస్తే సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పనులు వెంటనే ప్రారంభించాలని కమలాకర్ కోరారు.

## మైనంపల్లికి తప్పిన ప్రమాదం

**మెదక్** మనోహరబాద్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి ప్రమాదం తప్పింది. అయన ముందస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యకర్తలు టపాసులు పేలుస్తుండగా వేదిక కింద ఉన్న కార్పెట్‌కి మంటలు అంటుకున్నాయి. కార్యకర్తలు వెంటనే గమనించి మంటలు ఆర్పివేసారు.

# ఆగని రేషన్ బియ్యం దందా

**విజయవాడ :** సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి. వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10-12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు.ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం రవాణా చేస్తుండటంతో బ్లాక్ మార్కెటింగ్ యథేచ్ఛగా సాగుతోంది.

## రెరా నిబంధనల్ని సరళతరం

**విజయవాడ :** ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందేలా రెరా నిబంధనల్ని సరళతరం చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. విజయవాడలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి వివరించారు.కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకు వెళుతున్నామన్నారు.రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు.ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు వివరించారు.పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని...అందుకు అనుగుణంగా భవన,లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసినట్టు చెప్పారు. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారుతణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ బాండ్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలు లో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50,కడపలో 46,విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయన్నారు.మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు.రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయని, ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందన్నారు. అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు.మరోవైపు భవన,లేఅవుట్ల క్రమబద్ధీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# జగన్ ఎఫెక్ట్..

## మై హోమ్ లీజులు రద్దు

**అనంతపురం :** తనకు మీడియా సపోర్ట్ లేదంటూనే.. గత ఐదేళ్లుగా పాలన చేశారు జగన్. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం నుంచి చాలా రకాల ప్రయోజనాలు పొందింది ప్రధాన మీడియా. ఏపీ ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఏపీవ్యాప్తంగా ఉన్న లైమ్ స్టోన్ లీజుల విషయంలో పున సమీక్షిస్తోంది. అందులో భాగంగా మై హోమ్ గ్రూపునకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది.

వైసిపి ప్రభుత్వం అనంతపురం తో పాటు చాలాచోట్ల లైమ్ స్టోన్ లీజులను 50 ఏళ్ల వరకు మై హోమ్ గ్రూపునకు కేటాయించింది. వీటిని రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇది సంచలన అంశంగా మారింది.మై హోమ్ గ్రూపునకు చెందినదే టీవీ 9. గత ఐదేళ్లుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించింది ఈ మీడియా. మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరరావు, ఆయన కుమారుడు టీవీ9 మీడియాను వైసీపీకి అప్పగించినట్లు విమర్శ ఉంది. దాని ప్రతిఫలంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు లీజులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా టీవీ9 తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేసుకుంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు వ్యతిరేకంగా కథనాలు వండి వార్చింది.

ఒకానొక దశలో వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడింది. కానీ యాజమాన్యం ఎటువంటి చర్యలకు దిగలేదు. అయితే నాడు వైసిపికి టీవీ9 మీడియాను అప్పగించడమే అందుకు కారణం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మై హోమ్ గ్రూపునకు కేటాయించిన లీజులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే గ్రూప్ చైర్మన్ రామేశ్వరం తో పాటు ఆయన కుమారుడు చంద్రబాబును కలిశారు. లీజులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై చంద్రబాబు నుంచి ఎటువంటి స్పందన రాలేనట్లు సమాచారం. గతం మాదిరిగా చంద్రబాబు ఉదాసీనంగా వ్యవహరించే అవకాశం లేదు. ఈ విషయంలో పార్టీ యువనాయకత్వం ఆలోచన మరోలా ఉంది.

ఇటువంటి వారి విషయంలో ఎంతవరకైనా ముందుకెళ్లాలని యువ నాయకత్వం భావిస్తోంది. అందుకే గనుల లీజు విషయంలో మై హోమ్ గ్రూపునకు డోర్ క్లోజ్ అయినట్లు సమాచారం. మరి టీవీ9 ద్వారా ఏపీ ప్రభుత్వంపై అదే దూకుడుతో ముందుకు వెళ్తారా? వెనక్కి తగ్గుతారా అన్నది చూడాలి.

# తమ్మినేని దారెటు...

**శ్రీకాకుళం :** ఏపీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు తమ్మినేని సీతారాం. ఇప్పటి వరకు 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తమ్మినేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఉంది. వైసీపీ సర్కార్‌లో శాసన సభాపతిగా కూడా పనిచేశారు. రాజకీయాల్లో తలపండిన నేతగా పేరు తెచ్చుకున్నారు తమ్మినేని.. అలాంటి సీనియర్ నేతను ఇప్పుడు సోషల్ మీడియా ముప్పుతిప్పలు పెడుతుందనే గాసిప్ మొదలైంది.ఎంత అనుభవం ఉన్నా కాలం కలిసి రాకుంటే. ఎవరైనా డీలా పడాల్సిందే. అలా వైసీపీ ఓటమి తర్వాత తమ్మినేని కూడా ఇబ్బందులుపడుతున్నారు. 2024 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం ఓటమి తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది హైకమాండ్. ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చింతాడ రవికుమార్‌ని నియమించారు.ఇక అప్పటి నుంచి తమ్మినేనితో పాటు ఆయన వర్గం అసంతృప్తిగా ఉన్నారనే టాక్ లోకల్‌లో రీసౌండ్ చేస్తోంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు జరిగినా.. ఎక్కడా తమ్మినేని కనిపించడం లేదు. ఆమదాలవలస వైసీపీ పగ్గాలను తమ్మినేని వారసుడు వెంకట చిరంజీవి నాగ్‌కి అప్పగిస్తారని లోకల్‌లో తెగ ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో అధిష్టానం చిరంజీవినాగ్‌ను కాదని చింతాడ రవికుమార్‌కు బాధ్యతల్ని అప్పగిచారు. దీంతో అప్పటి నుంచి వైసీపీ అధిష్టానంపై తమ్మినేని కుటుంబం కాస్త గుర్రుగానే ఉందని గాసిప్ వినిపిస్తోంది.సోషల్ మీడియా వచ్చి దూరం అనే మాటను చెరిపేసింది. ప్రపంచాన్ని సింగిల్ విలేజ్‌గా మార్చేసింది. ఎక్కడా ఏ మూలనా ఏం జరిగినా ప్రపంచమంతా చాటి చెబుతుంది. ఈ సోషల్ మీడియా ఓడలను బండ్లను చేయగలదు. బడ్లను ఓడలను చేయగలదు. చాలా మంది సోషల్ మీడియాను బ్రహ్మాస్త్రంగా వాడుకొని పొలిటికల్ లీడర్లుగా ఎదిగిపోయారు.

అయితే అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నిజాన్ని అబద్ధం డామినేట్ చేస్తోంది. సత్యం డిలేట్ అయిపోయి అసత్యం ఫార్వర్డ్ అవుతుంది. ఇలా ఇప్పటి వరకు ఎంతోమంది నేతలు చిక్కుల్లో పడ్డారు.ఇది ఇలా సాగుతుంటే రెండు నెలలుగా వైసీపీ క్యాడర్‌కి సైతం తమ్మినేని టచ్‌లోకి రావడం లేదట. నిజం చెప్పాలంటే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారా అనే అనుమానం లోకల్ కార్యకర్తలకు కూడా కలిగింది. ఇక్కడే తమ్మినేనికి అసలు చిక్కువచ్చి పడింది. సీతారాం పార్టీ మారబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఒక్క అడుగు ముందుకేసి.. తమ్మినేని జనసేన వైపు చూస్తున్నారని కొందరు.. లేదు లేదు బీజేపీ ఆఫీస్ బాట పడతారని ఇంకొందరి తమ్మినెయిల్ తగిలించి వీడియోలు వదిలేశారు. ఇక ఆ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. తమ్మినేని కూడా టచ్‌లో లేకపోవడంతో వైసీపీ క్యాడర్ కూడా ఇదే నిజమే అని ఫిక్స్ అయ్యారట.రెండు నెలల సుదీర్ఘ విరామం తర్వాత సిక్కోలు జిల్లాకు ఎంట్రీ ఇచ్చిన సీతారాం.. సోషల్ మీడియా ప్రచారం చూసి షాక్ ఐపోయారు. తానేంటి పార్టీ మారడం ఏంటని తల పట్టుకుంటున్నారట. ఇంతలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆమదాలవలసలో సీతారాం ఇంటికి వెళ్లడంతో ఏదో జరుగుతుందనే అనుమానం మరింత బలపడింది. తమ్మినేని పార్టీ మారబోతున్నారని.. ఆయన్ని బుజ్జగించేందుకే స్వయంగా బొత్స వచ్చారంటూ సిక్కోలు పొలిటికల్ సర్కిళ్లలో పుకార్లు షికార్లు చేశాయి.తాను పార్టీ మారడం లేదు మహా ప్రభో అంటూ తమ్మినేని క్లారిటీ ఇచ్చేశారు. తన కుమారుడి ఆపరేషన్ కోసం వేరే రాష్ట్రానికి వెళ్లాల్సిం వచ్చిందని వివరణ ఇచ్చారు. అందుకే పార్టీ క్యాడర్‌కి టచ్‌లోకి రాలేదని చెప్పుకువచ్చారు. పీకపోయినా ఎవరైనా పవన్‌కల్యాణ్ వైపు వెళ్తారా అంటూ వివరణ కూడా ఇచ్చారట. ఇటు బొత్స సత్యనారాయణ కూడా తమ్మినేని కుమారుడి ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికే వచ్చానని చెప్పుకువచ్చారు.తమ్మినేని మనసులో ఏముందో గాని.. సోషల్ మీడియా మాత్రం ఆయనికి కంటిమీద కునుకులేకుండా చేసింది. వైసీపీ క్యాడర్‌నే నమ్మించేంతలా ప్రచారాన్ని ఊదర గొట్టింది. అయితే నిప్పు లేనిదే పొగ రాదనే ప్రచారం మళ్లీ మొదలైంది. మొత్తానికి ఈ ఎపిసోడ్‌లో సోషల్ మీడియా అంచనాలు తలకిందులవుతాయా. లేదంటే నిజమే అవుతాయా.? అన్నది కాలమే నిర్ణయించాలి.

## రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు

### - 10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ

**తిరుమల :** జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండపంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు.

1. ఇందిరా మైదాన్.
2. రామచంద్ర పుష్కరిణి.
3. శ్రీనివాసం కాంప్లెక్స్.
4. విష్ణు నివాసం కాంప్లెక్స్.
5. భూదేవి కాంప్లెక్స్.
6. రామానాయుడు ఉన్నత పాఠశాల, బైరాగిపట్టెడ.
7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓఖీ పల్లి.
8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన
9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్

జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి.పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దుప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు.12 వేల వాహనాలకు పార్కింగ్ జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు.

తిరుమలలో దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, ఖీఃఉఊ ఏరియా, పరకామణి భవన్ సమీపంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు.వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.

## పక్కదారి పడుతున్న కందిపప్పు

**నెల్లూరు :** పేదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేస్తున్నారు. షాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## రైల్వే లైన్‌కు అమరావతి రైతులు అడ్డు

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు . గత అనుభవాల దృష్ట్యా పనులు వీలైనంతవరకు వేగవంతంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో రోడ్డు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ముందుకు వస్తోంది. ఒకవైపు అమరావతి రాజధాని పనులతో పాటు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఈ విషయంలో కేంద్రం కూడా సానుకూలంగా ఉండడంతో పనులను పరుగులెత్తించాలని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ దీనికి అమరావతి రైతులుఅడ్డుపడుతుండడం విశేషం. ఇన్ని రోజులు చంద్రబాబు కోసం పరితపించిన వారు ఇప్పుడు వ్యతిరేకిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా గుంటూరు, విజయవాడ నగరాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు ఈ లైను నిర్మించనున్నారు. నంబూరు జంక్షన్ గా చేయనున్నారు. తద్వారా అమరావతి రాజధాని నిర్మాణానికి రెండు నగరాలు అనుసంధానం కానున్నాయి. గుంటూరు వెళ్లే అవసరం లేకుండా చెన్నై తిరుపతి కూడా వెళ్ళిపోవచ్చు. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ కు సంబంధించి సర్వే జరుగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో అధికారులు భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి గాను నోటిఫికేషన్ జారీ చేశారు. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అమరావతిని నిర్మించేందుకు 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణ ఎలా జరిగిందో.. అలానే తమ భూములు తీసుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా కంచి కర్ల మండలంలో భూసేకరణ జరుగుతోంది. అయితే ఈ లైన్ ఏర్పాట్లు భాగంగా భూములు కోల్పోతున్నవారు తమ కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం కావాలని కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రహదారులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

దీంతో అధికారులకు షాక్ తగులుతోంది.ఒకవైపు వీలైనంత త్వరగా అమరావతి ప్రాజెక్టులను పూర్తి చేయాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 నాటికి పూర్తిస్థాయిలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలనతో పాటు సమాంతరంగా అమరావతి పై ఫోకస్ పెట్టారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అమరావతి రైతుల నుంచి కొత్త కోరికలు వస్తుండడంతో.. ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు అవుతోంది. అయితే ఈ కొత్త రైల్వే లైన్ విషయంలో రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో చూడాలి.

## సర్వదర్శనం టోకెన్ల జారీ విధానంలో మార్పులు



**తిరుమల** వైకుంఠ ద్వార దర్శనం ఆఫ్లైన్లో సర్వదర్శనం టోకెన్లు జారీ విధానంలో మార్పులు చేసారు. జనవరి 9న ఉదయం 5 గంటలకు టీటీడీ ఆఫ్లైన్లో టోకెన్లు జారీ చేయనుంది. జనవరి 10 నుంచి 19 వరకు శ్రీవారి వైకుంఠ ద్వారదర్శనం వుంటుంది. రోజుకి 40 వేల చొప్పున సర్వదర్శనం భక్తులకు టోకెన్లు జారీ చేస్తారు. 10, 11, 12 తేదీలకు సంబంధించి 1 లక్షా 20 వేల టోకెన్లు ఇవ్వనుంది. మిగిలిన రోజులకు సంబంధించి ముందు రోజు రెగ్యులర్ కౌంటర్ల ద్వారా టోకెన్లు కేటాయింపులుంటాయి. తిరుపతిలో 8, తిరుమలలో ఒక కేంద్రాలలో 91 కౌంటర్లలో టోకెన్లు జారీ చేస్తారు.

## తిరుమల నుండి ప్రయాగ్ రాజ్‌కు బయలుదేరిన శ్రీవారి కళ్యాణ రథం



**తిరుమల :** జనవరి 13న ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళా ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుమల నుండి బుధవారం ఉదయం శ్రీవారి కళ్యాణ రథం బయలుదేరింది. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి రథానికి మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న కుంభమేళాలో సెక్టార్ 6, భజరంగ్ దాస్ రోడ్డులోని నాగ వాసుకి దేవాలయం సమీపంలో యూపీ ప్రభుత్వం కేటాయించిన 2.89 ఎకరాల స్థలంలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 170 మంది సిబ్బందితో నమూనా ఆలయంలో తిరుమల తరహాలో అన్ని కైంకర్యాలు నిర్వహిస్తామని చెప్పారు. ఉత్తరాది భక్తులకు స్వామి వారి అర్జిత సేవలను తిలకించే భాగ్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18,26 తేదీల్లో ఫిబ్రవరి 3 ,12 తేదీల్లో 4 సార్లు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహా కుంభమేళాను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మాట్లాడుతూ ప్రపంచం లోనే అతి పెద్ద ఉత్సవం కుంభమేళా కావడంతో అక్కడ కు వచ్చే భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి :** నగరపాలక సంస్థ పరిధిలోని మూడవ అధ్యాయము వార్డు పోస్టల్ కాలనిలో ప్రజల ఫిర్యాదులను బుధవారం ఉదయం కమిషనర్ ఎన్.మౌర్య క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే సమస్యలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలిస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం పోస్టల్ కాలని లో రోడ్లు, డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. అలాగే అభివృద్ధి పనులకు అంచనాలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రెయినేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు మురుగు, చెత్త తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో తులసిబాబు అనుచరులు హల్ చల్

**ఒంగోలు** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసి బాబు రెచ్చిపోయారు.

ఈ కేసులో విచారణ నిమిత్తం ప్రకాశం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన తులసి బాబు, అతని అనుచరులు ఓవరాక్షన్ చేశారు. విజయవాడ నుంచి అనుచరులతో కలిసి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి తులసి బాబు చేరుకున్నారు. అయితే అనుచరులతో కలిసి ఎస్పీ కార్యాలయంలోకి నేరుగా వెళ్లే ప్రయత్నించారు తులసి బాబు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## సంక్రాంతి వేడుకల్లో మోహన్ బాబు

**చిత్తూరు** చిత్తూరు రంగంపేటలోని తన విద్యా సంస్థ విద్యానికేతన్‌లో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్ బాబు సందడి చేశారు. ఓ జర్నలిస్టుపై దాడి కేసులో కొద్ది రోజులుగా బెయిల్ కోసం అజ్ఞాతంలో ఉన్న మోహన్ బాబు తాజాగా సంక్రాంతి వేడుకల్లో ప్రత్యక్షమవ్వడం ఆసక్తి రేపింది. కుతూరు మంచు లక్ష్మి కూడా ఈ వేడుకల్లో తండ్రితో పాటు కనిపించారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులో మాట్లాడుతూ రాయలసీమ రామన్న చౌదరిలో ఓ డైలాగ్ ను గుర్తు చేస్తూ దానికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారు. గతం గతః అని..నిన్న జరిగింది మర్చిపోయి..ఈ రోజు ఏం చేయాలనుకోవాలి..రేపు చేయాల్సిన మంచి పనుల గురించి ఆలోచించాలని..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎస్వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

**పత్తికొండ** పత్తికొండ పట్టణంలో ఎస్వి స్వగృహంలో మాజీ మంత్రి ఎస్వి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు మాజీ డిసి సి బ్యాంకు వైయస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్ నాగరత్నమ్మ,మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి, ఐఆఅఅ చైర్మన్ ఎస్ వి విజయ మనోహరి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎస్ వి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు పత్తికొండ నియోజకవర్గ ప్రజల నడుమ కేకు కట్ చేసి ఘనంగా జరిగాయి. అనంతరం వార్డు నెంబర్లు, కార్యకర్తలు మాట్లాడుతూ అయన సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యే గా 1973 వ సంవత్సరము అసెంబ్లీ లో అడుగు పెట్టి మంత్రిగా పనిచేసి ఎందరో ముఖ్య మంత్రుల తో అభివృద్ధి కార్యక్రమం లకు బాటలు వేసి పత్తికొండ నియోజకవర్గం ను అభివృద్ధి లో పరుగులు పెట్టించి న ఘనత ఆయనది అని అభిమానులు కొనియాడారు వార్డ్ లకు చెందిన నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తల నడుమ పెద్దాయన కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీరంగడు, సుధాకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్, పాల్ భాష, మధు, విశ్వం, నాగరాజు, సర్పంచ్ కొమ్ముదీపిక, టైలర్ వెంకటేశ్వర రెడ్డి, బండి మస్తాన్, సుంకన్న, శిక్షావలి తదిరులు పాల్గొన్నారు

## ఆద్య ఫెర్టిలిటీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మాత శిశు సంరక్షణ అధికారి డా. జైపాల్ రెడ్డి

**జగిత్యాల** ప్రతి నెల 5వ తారీఖు లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫామ్ ఎఫ్ లు సబ్మిట్ చేయవలసిందిగా ప్రోగ్రాం ఆఫీసర్, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన ఆద్య పర్టిలిటీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను,స్కానింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫామ్ ఎఫ్ లు సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండివర శ్యామ్ పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్కా..ఇకపై జరిగేది మరో లెక్కా

### – వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్కా ..ఇకపై జరిగేది మరో లెక్కా అంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేసి, ప్రతీ రోజు రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటానని స్పష్టం చేశారు. మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాజకీయాల్లో ఉండే నాయకులకు విశ్వసనీయత, వ్యక్తిత్వం ఉండాలని అలాంటి వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ నెలలో ప్రజలకు నేరుగా బటన్ ద్వారా నిధులు విడుదల చేసి ఆదుకున్నామని వెల్లడించారు.

## మార్కెట్‌లోకి మరో కొత్త స్మార్ట్ ఫోన్

**హైదరాబాద్** షియోమి ఇండియా మరొకొత్త స్మార్ట్ ఫోన్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ పార్క్ హయత్ లో రెడ్ మీ 14 సీ 5 జీ స్మార్ట్ ఫోన్ ను మార్కెటింగ్ అసోసియేట్ డైరెక్టర్ సందీప్ శర్మ లాంచ్ చేశారు .ఇది సామాన్యుడి బడ్జెట్ ఫోన్ అని.. 9 వేల 999 రూపాయలకే 50 మెగా పిక్సెల్ కెమెరా , సెల్ఫీ 8 మెగా పిక్చర్ కెమెరా కలిగిన ఈ ఫోన్ వెనక వైపు గాజుతో తయారు చేసి ప్రీమియర్ ఫోన్ లుక్ ను అందిస్తుందన్నారు .రెడ్ మీ 14 సీ లో అత్యాధునిక ఫీచర్లుతో పదివేల లోపు ఈ ఫోన్ అను అన్ లైన్ ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు .

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

### – ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ .

**మెట్ పల్లి** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళా నగర్ లో ఆర్డీవో,డి.ఎస్పీ లు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో,డి.ఎస్పీ లు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో,డి.ఎస్పీ,లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్,డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు. పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. తమ అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. .ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చుకున్నారని,వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. .శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు. , ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ లో నిరాదరణకు గురయ్యే వయోధికులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి,వడ్రంగి సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకులు శివనారాయణకు మాజీ మంత్రి నివాళులు

**వనపర్తి** బి.ఆర్.ఎస్ నాయకులు డాక్టర్.శివనారాయణ నిన్న జరిగిన రోడ్ ప్రమాదంలో మరణించారు. విషయం తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కిష్టగిరి గ్రామములో వారి స్వగృహంలో శివనారాయణ పార్థీవదేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్,మాణిక్యం,ధర్మా నాయక్,చిట్యాల.రాము బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు. పలువురికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శ. పెద్దమందడి మండలం బలిజేపల్లి, జంగమాయపల్లి,పామ్ రెడ్డిపల్లి గ్రామాలలో గౌరవ నిరంజన్ రెడ్డి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసారు. ఇందులో పానుగంటి.పెంటయ్య,వడ్డే. బాల్ చంద్రయ్య,రాములు, పాతిమా బేగం,చిట్టెమ్మ,రాములు కుటుంబాలను పరామర్శించి ధైర్యం గా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జయంతి ,శేషివర్ధన్ రెడ్డి, నందిమల్ల.అశోక్, రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్, సురేష్,సత్యం,నరేష్,కార్తీక్,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదం అంచున పక్షుల ప్రపంచం

డాక్టర్ భారత రవీందర్
గెజిటెడ్ హెడ్మాస్టర్ ఓ పర్యావరణ నిపుణుడు

**హైదరాబాద్** ప్రకృతి యొక్క అత్యంత అందమైన ఆకర్షణీయమైన జీవులలో పక్షులు ఒకటి . ఇవి రెండు కాళ్ళు రెండురెక్కలు కలిగి ఉండి శరీరమంతా ఈకలతో నిండి ఉన్న అండోత్పాదక మరియు ఉష్ణ రక్త విహంగ జీవులు . పూర్వ కాలంనాటి పురాణాలు కావ్యాలు , జానపదకథలలో పక్షులు ప్రధాన పాత్ర పోషించినట్లు మన హిందూపురాణ గాధలు చెబుతున్నాయి . విష్ణువుకు గరుడపక్షి సరస్వతికి హంస కార్తికేయునికి నెమలి ( ప్రస్తుతం జాతీయ పక్షి ) వాహనాలుగా ఉన్నాయి . మహాభారత యుద్ధంలో గరుడపక్షి అర్జునుడి విజయానికి తోడ్పడింది . క్రౌంచపక్షి దంపతుల వియోగం శ్రీమద్రామాయణం అవతరణకు కారణమైంది . జటాయువు పక్షి రామునికి సాయం చేసినట్లు రామాయణం చెబుతోంది . పూర్వం రాజులకాలంలో పావురాలు వార్తాహరులుగా ఉపయోగపడేవి . నాటి నుండి కూడా మానవ కర్మకాండల విశ్వాసాలలో కాకుల పాత్ర గణనీయమైంది . ప్రస్తుతం పక్షులు జీవశాస్త్రం మరియు మానసిక శాస్త్ర ప్రయోగాలలో ఉపయోగపడుతున్నాయి . నేటి ఆధునిక జంతు శిలాజ శాస్త్ర నిదర్శనాల ప్రకారం పక్షులు సుమారు 15 కోట్ల సంవత్సరాల పూర్వం జురాసిక్ యుగం లో థీరోపోడ్ లు అనే డైనోసార్ల నుండి పరిణామం చెందినాయని జీవశాస్త్ర చరిత్ర చెబుతోంది . భూమిపై మానవ మనుగడకు అత్యంత అవసరమైన పక్షులు వేగంగా అంతరించిపోతున్న కారణంగా వాటి ఉనికిని తిరిగి నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో అమెరికాలోని ఏవియన్ వెల్ఫేర్ కోహిలిషన్ సంస్థ అధ్వర్యంలో 2002 లో మొట్టమొదట జాతీయ పక్షి దినోత్సవం నిర్వహించబడింది . మన దేశంలో ప్రతి ఏట ప్రపంచ ప్రఖ్యాత భారతీయ పక్షి ప్రేమికుడు , బర్డ్ మ్యాన్ అఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ సలీం అలీ జన్మదినమైన జనవరి 5 న జాతీయ పక్షుల దినోత్సవం ( నేషనల్ బర్డ్ డే ) జరుపుకుంటున్నాము . గత సంవత్సరం ఫైట్ ఫర్ ఫ్లైట్ అనే ఇతివృత్తంతో జరుపుకున్నాము . ఈ యేడు " పక్షుల సంరక్షణ పై ప్రజలకు అవగాహనను పెంచడం " అనే థీమ్ తో నిర్వహించుకుంటున్నాము . ఈ రోజు పక్షుల సంరక్షణ మనుగడ పర్యావరణ సమస్యలపై దృష్టి సారించబడుతుంది .ప్రమాదపు ముప్పులో పక్షులు : సాధారణంగా పక్షులను భూగ్రహం యొక్క ఆరోగ్యానికి బారోమీటర్ గా సూచిస్తారు . పక్షులు విత్తనవ్యాప్తిలో పరాగసంపర్కకారకాలుగా సహజ పారిశుద్ధకార్మికులుగా పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ఇవి కీలకపాత్రను పోషిస్తాయి . ప్రకృతిలో కాకి గద్ద రాబందు లను " ప్రకృతి యొక్క డస్ట్ బిన్ బాయ్స్ " అని అంటారు . పంటలను ఆశించే కీటకాలను తిని పక్షులు పంటలను రక్షించి రైతు మిత్రులుగా పేరొందినాయి .పక్షులు పర్యావరణ వ్యవస్థలో అసమాన ప్రభావాన్ని చూపే కీ ?స్టోన్ జాతులు . ఇవి ఆహారపు గొలుసు , ఆహారపు జాలకం లో భాగమై స్థానిక అవాసాలు అవరణవ్యవస్థ ( ఎకోసిస్టం ) నిర్మాణంలో ప్రధానపాత్ర వహిస్తాయి . పక్షుల మలం ద్వార పడిన గింజలు అడవుల్లో కొత్త మొక్కలుగా ఎదుగుతాయి . పక్షులు మానవునికి ముఖ్య ఆహారంగా ఉపయోగపడుతాయి . కావున వీటిని పర్యావరణ ఇంజనీర్లు అంటారు . వీటి పెంపకం సంరక్షణ మరియు వీక్షణం ( బర్డ్ వాచింగ్ ) బర్డ్ ఫోటోగ్రఫి వల్ల ద్రవ్యలాభము , వినోదం , మాసిక ఉల్లాసం బర్డ్ ఎకోటూరిజం అభివృద్ధిలతో పాటు ప్రజల్లో ఆనందం ప్రేమ ఆప్యాయత అనురాగం దయ పరోపకారం ఐక్యత అను మానవ విలువలు పెంపొందుతాయి . ప్రకృతి పట్ల గౌరవభావం పెరుగుతుంది . పర్యావరణ వ్యవస్థల దుర్భలత్వం మరియు పక్షుల ప్రమాదపరిస్థితులపై అవగాహన ఏర్పడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10906 పక్షి జాతులుండగా మన దేశంలో 1,353 జాతులున్నట్లు జియాలాజికల్ సర్వె ఆఫ్ ఇండియా తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి . ఈ ప్రకారం ప్రపంచంలోని పక్షి జాతులలో 12 శాతం జాతులు భారత్ లో ఉన్నవి . ఇక మరే దేశంలోను కనిపించని 78 రకాల పక్షిజాతులు మన దేశంలో మాత్రమే కనిపిస్తాయి . వీటిలో 25 శాతం మనుగడప్రమాదంలో ఉన్నాయని మనదేశానికి వచ్చే విదేశీ వలస పక్షి జాతుల్లో 29 జాతులు ప్రమాదం అంచులో ఉన్నట్లు , 15 జాతులు దాదాపు అంతరించే దశలో ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి . మన దేశంలో బట్టమేకల పక్షి అంతరించిపోయే స్థితిలో ఉందని ప్రస్తుతం 150 పక్షులు మాత్రమే ఉన్నాయని హై వోల్టేజ్ విద్యుత్ తీగలు వీటికి ప్రాణాంతకంగా మారినాయని కేంద్ర పర్యావరణ శాఖ ఇటీవల పేర్కొంది . ప్రతి 8 పక్షుల జాతులలో ఒకటి అంతరించి పోయే దశలో ఉన్నాయని స్టేట్ అఫ్ ది వరల్డ్ 2022 -23 నివేదిక పేర్కొంది . మన దేశంలో గ్రేట్ఇండియన్ బస్టర్డ్ , రెడ్ హెడ్ రాబందు ,అడవిగుడ్లగూబ ,బిల్డ్ సాండ్ పైపెర్ , జెర్డాన్ కోర్సర్ ,బెంగాల్ ఫ్లోరికన్ , వైట్ బెల్లీ హెరాన్ , హిమాలయ పిట్ట ల్యాప్ వింగ్ పక్షి , సైబీరియన్ క్రేన్ , ఎల్లో బ్రెస్ట్ బంటింగ్ పక్షులు అంతరించే దశలో ఉన్నాయని రెడ్ డేటా బుక్ గణాంకాలు తెలుపుతున్నాయి .

వచ్చే శతాబ్దంలో 1200 జాతులు అంతరించి పోయే ప్రమాదం ఉన్నట్లు , 200 జాతులు ఇప్పటికే అంతరించి పోయినట్లు వరల్డ్ వాచ్ సంస్థ తన నివేదికలో పేర్కొనడం గమనార్హం . అసాధారణ వాతావరణ మార్పులు భూతాపం జనాభా విస్ఫోటనం , తరుగుతున్నఅడవులు కార్చిచ్చులు ఆహారం నీటి కొరతలు తీవ్ర రేడియేషన్ ప్రభావం , అయస్కాంత ప్రభావం విపరీతమైన ధ్వని , గాలి నీటి కాలుష్యం , మిరుమిట్లు గొలిపే కాంతి పురుగుమందులు మరియు ఎరువుల అధిక వినియోగం ,పక్షుల వేట అను అంశాలు పక్షుల అంతానికి కారణమవుతున్నాయి . జీవనగమనంను నేర్పే పక్షులను కాపాడటం మానవుని కర్తవ్యం అని చెప్పిన భారత పక్షిశాస్త్ర పితామహుడు సలీంఅలీ మాటలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవి సలీంఅలీ కృషి స్ఫూర్తిదాయకం : గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ అఫ్ ఇండియన్ ఆర్నిథాలజీ ( పురాతన భారతీయ పక్షి మానవుడు ) గా పేరు గాంచిన డాక్టర్ సలీం అలీ మన దేశంలో క్రమబద్ధమైన శాస్త్రీయమైన పక్షుల సర్వేలను నిర్వహించిన మొట్టమొదటి భారతీయులలలో ఒకరు . ది బుక్ అఫ్ ఇండియన్ బర్డ్స్ పుస్తకంను రచించిన మహారాష్ట్రకు చెందిన ఆయన పక్షుల సంరక్షణ కొరకు జీవితాంతం పనిచేసాడు . మన దేశంలో భరత్ పూర్ పక్షుల అభయారణ్యం ఏర్పాటులో మరియు సైలెంట్ వ్యాలి నేషనల్ పార్క్ ను నాశనం చేయకుండా నిరోదించడంలో ముఖ్యపాత్ర పోషించాడు . అయన స్ఫూర్తిగా ఈనాడు ప్రజలు పాలకులు పక్షుల సంరక్షణకు పాటుపడవల్సిన అవసరం ఉంది . నేడు అవాసాల నష్టం మరియు విధ్వంసం వాతావరణ మార్పులు అనేవి పక్షులు ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన ముప్పుగా ఉన్నాయి . కనుక పక్షుల సంరక్షణకు పక్షినిపుణులు పలు పద్దతులు అభివృద్ధి చేశారు . పక్షుల జాతులను సంరక్షించడానికి క్యాప్టివ్ బ్రీడింగ్ పాపులేషన్ పద్ధతి అనుసరించి అంతరించి పోతున్న జాతులను తిరిగి నింపడానికి , కొత్త జనాభాను సృష్టించడానికి , అంతరించి పోతున్న ఒక జాతిని పునరుద్దరించడానికి ఉపయోగపడుతుంది . వలస పక్షుల మార్గాలను కాలనుగుణతను తెలుసుకోవడానికి అగ్మెంటేడ్ రియాలిటి సాంకేతికతను వినియోగించాలి . అంతరించి పోతున్న జాతుల డేటా ను సేకరించడానికి జిపిఎస్ ట్రాకింగ్ సాటిలైట్ టెక్నాలజీ ని మరియు రిమోట్ ప్రాంతాలలో పక్షుల గుర్తింపు , సంరక్షణల కొరకు , సర్వేల కొరకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెషిన్ లర్నింగ్ టెక్నాలజి సాధనాలను అందుబాటులోకి తేవాలి . బర్డ్ కౌంట్ ఇండియా సంస్థ నిర్వహించే ఈ ? బర్డ్ మొబైల్ ఆప్ ను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారంలోకి తేవాలి . పక్షుల ఉనికి శబ్దాలు ప్రవర్తనలను తెలియపరిచే బయో అకాస్టిక్ మానిటరింగ్ విధానంను అమలులోకి తేవాలి .

జాతీయ ఉద్యానవనాలు కమ్యూనిటి రిజార్వ్ లు రక్షిత ప్రాంతాలు గడ్డి మైదానాలను ఇతోధికంగా అభివృద్ధి పరచాలి . రంసర్ కన్వెన్షన్ నిబంధనల మేరకు బురద ప్రాంతాలను పరిరక్షించాలి . ప్రజలకు పక్షుల పట్ల సానుభూతి , ఆసక్తిని పెంపొందించే విధంగా అవగాహన కల్పించడంతో పాటు అక్రమ వ్యాపారం అవాసాల విధ్వంసం లను అరికట్టడానికి వన్యప్రాణి సంరక్షణ చట్టం -1972 అమలుతో పాటు అధునాతన పక్షుల సంరక్షణ చట్టాలను తెచ్చి కఠినంగా అమలు పరచాలి . అప్పుడే ప్రమాదపు ముప్పులో ఉన్న పక్షులు సుదీర్ఘ కాలం భూమిపై మనగలుగుతాయి . ఈ సందర్భంగా " పక్షి లేని ప్రపంచంలో ఏ మానవుడు జీవించలేడు " అని చెప్పిన అమెరికన్ పక్షి ప్రేమికుడు రిచర్డ్ స్మిత్ మాటలను మనం ఎన్నడూ మరువరాదు .వ్యాస రచయిత : డాక్టర్ భారత రవీందర్ ( సెల్ నం 9912536316 )

# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకోచ్చాడు.

# తెలంగాణ గ్రామదేవతల నేపథ్యంలో..



తెలంగాణ సంస్కృతి, బంధాలు, భావోద్వేగాల నడుమ సాగే బలమైన కథతో 'బలగం' తీసి, భారీ హిట్‌ను అందుకున్న దర్శకుడు వేణు యెల్దండి.. త్వరలో 'ఎల్లమ్మ' కథతో రానున్నారు. దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నితిన్ కథానాయకుడు. కథానాయికగా సాయిపల్లవి దాదాపు ఖరారైనట్లు తెలుస్తున్నది. ఇటీవలే ఆమె కథ కూడా విన్నదట. 'బలగం' కథను మించిన ఎమోషన్స్ 'ఎల్లమ్మ'లో ఉంటాయని తెలుస్తున్నది. తెలంగాణ సంస్కృతిలో గ్రామ దేవతల ఆరాధన ఎక్కువగా కనిపిస్తుంది. ఇక్కడ ఎల్లమ్మ, పెద్దమ్మ, మైసమ్మ, పోశమ్మ.. ఇలా విభిన్నమైన నామాలతో గ్రామదేవతలు దర్శనమిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ గంగానమ్మ, పోలేరమ్మ, అంకాళమ్మ.. ఇలా రకరకాల రూపాల్లో గ్రామదేవతలు పూజలందుకుంటున్నారు. ఈ గ్రామదేవతల నేపథ్యాన్ని తీసుకొని, వారిచుట్టూ తెలంగాణ నేపథ్యంలో దర్శకుడు వేణు యల్దండి ఈ కథ అల్లారని వినికిడి. అయితే.. ఇదేం భక్తిరసచిత్రం కాదు. 'బలగం'లా ఇదికూడా భావోద్వేగాల ప్రయాణమే. సాయిపల్లవి ఓ సినిమా ఒప్పుకుందంటే కచ్చితంగా అది గొప్పదై ఉంటుందనేది పలువురి అభిప్రాయం. మరి 'ఎల్లమ్మ' కథ ఎలా ఉంటుందో చూడాలి. ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో 'ఎల్లమ్మ' టీమ్ బిజీగా ఉంది. ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టనున్నారట. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు.

## ఎమర్జెన్సీ సినిమాకు ప్రియాంకాగాంధీని
# ఆహ్వానించిన కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## శ్రీలీలకు బాలీవుడ్ నుంచి
# మరో ఆఫర్.!



'పుష్ప-2'లోని 'కిస్సిక్..' పాటతో బాలీవుడ్‌లోనూ అభిమానుల్ని సంపాదించుకున్నది అందాలభామ శ్రీలీల. అక్కడి నిర్మాతల కన్ను ఇప్పుడు ఈ తెలుగందంపై పడింది. ఇప్పటికే అక్కడ రెండు సినిమాలకు ఓకే చేసింది. త్వరలో మరో సినిమా చేయనున్నట్టు తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ ఆఫీస్‌లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్‌తో శ్రీలీల మీడియాకు కనిపించిందట. దాంతో వీరిద్దరి కాంబినేషన్‌లో త్వరలోనే సినిమా రానున్నదని బీటౌన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కనున్నదని, దర్శకుడు, ఇతర వివరాలు తెలియాల్సివుందని వార్తలు వండేస్తున్నది బాలీవుడ్ మీడియా.


## శర్వానంద్ కోసం నందమూరి, కొణిదెల హీరోలు




హిట్టు ఫ్లాప్‌లు సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు టాలీవుడ్ నటుడు శర్వానంద్. గతేడాది మనమే అంటూ వచ్చి విజయాన్ని అందుకున్నాడు. అయితే ఈ నటుడు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా ప్రాజెక్ట్ శర్వా 37. 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరు సంయుక్త కాగా మరొకరు యంగ్ బ్యూటీ సాక్షి వైద్య. ఇప్పటికే ఈ సినిమా నుంచి శర్వానంద్ తో పాటు సాక్షి వైద్య ఫస్ట్ లుక్స్ రిలీజ్ అయ్యాయి. తాజాగా ఈ మూవీ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ టైటిల్ లాంచ్ కోసం నందమూరి హీరోతో పాటు కొణిదెల హీరో ముఖ్య అతిథులుగా రానున్నట్లు చిత్రబృందం తెలిపింది.ం

అయితే వారెవరు అనేది తెలియాలంటే జనవరి 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీకి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ ఫిక్స్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. గతంలో ఇదే పేరుతో బాలయ్య ఓ సినిమా చేశారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

# విలన్‌గా మారిన స్టార్ హీరో



ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలలోను సీనియర్ స్టార్ హీరోలు విలన్ల అవతారమెత్తుతున్నారు. కొందరు లీడ్ రోల్ ఆఫర్స్ రాకపోవడంతో, మరికొందరు నటనలో వైవిధ్యతను చూపించేందుకు విలన్లుగా అవతారమెత్తి ఇండస్ట్రీలో ఎక్కువ కాలం ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో ఇప్పుడు విలన్ అవతారమెత్తాడు. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.. జాతీయ అవార్డు విజేత, దర్శకురాలు సుధా కొంగర ప్రస్తుతం తమిళ్ యాక్టర్ శివ కార్తికేయన్ 25వ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం విలన్ గా స్టార్ యాక్టర్ 'జయం రవిని' పరిశీలించారు. దీనికి ఆయన ఓకే కూడా చెప్పేశాడు. ఇదంతా ఎలా జరిగింది అనే అనుభవాన్ని హీరో శివ కార్తికేయన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన మాట్లాడుతూ.. "ఇందులో అత్యంత ఆసక్తికరమైన విషయం జయం రవి సర్ విలన్ పాత్ర చేయడం. ఇది చాలా బలమైన పాత్ర. ఆయన 'యస్... ఈ సినిమా చేస్తున్నాను' అని చెప్పినప్పుడు నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, నేను కాలేజీలో ఉన్నప్పుడే ఆయన సినిమాలు చూడడం ప్రారంభించాను. నా కాలేజ్ డేస్ సమయంలో ఆయన సినిమా రంగంలోకి ప్రవేశించారు. చిత్ర పరిశ్రమలో ఆయన నాకు సీనియర్. ఆయన సినిమాలను ఎంతో ఆస్వాదించాను. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం, ఒకరిపై ఒకరు పోరాడే సన్నివేశాల్లో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇక సుధా మేడమ్ చాలా శ్రద్ధగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. అందుకే ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదు. ఆమె ఎప్పుడూ ఎనర్జీతో ఉంటారు" అన్నారు సినిమా థియేటర్లు "మేం ఈ సినిమాకి షూటింగ్ ప్రారంభించాం. రెండు రోజుల క్రితం ప్రోమో షూట్ జరిగింది. ఇంకా షూటింగ్ కొనసాగుతోంది. ఇది పెద్ద స్థాయిలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా. ఇది మరింత భారీ స్థాయిలో ఉంటుంది.ఈ సినిమాలో శ్రీలీల, అథర్వా నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. రవి కె. చంద్రన్ గారు సినిమాటోగ్రాఫీ చేస్తున్నారు. మరోవైపు ఏఆర్ మురుగదాస్ గారితో చేస్తున్న నా సినిమా 90 శాతం పూర్తయ్యింది. మిగిలిన 10 శాతం, సల్మాన్ ఖాన్ తో తీస్తున్న సినిమా షూటింగ్ ముగించుకుని మురుగదాస్ గారు తిరిగి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం" అని చెప్పుకొచ్చారు.

# ఆ సన్నివేశాలను తొలగించండి



అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని ఫుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.

## విద్యార్థులు మానసిక ఒత్తుడిని అధిగమించాలి



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మంథనిలో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం రోజు 'టెలి మానస్' ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష సూచనల మేరకు విద్యార్థులకు టెలి మానస్ కౌన్సిలర్లు డా.ఓర్సు రాయలింగు ,శ్రీమతి ఇనుములపల్లి జ్యోతి గార్లు విద్యార్తులకు పరీక్షల వల్ల భయం పోగట్టడం, మానసిక ఒత్తిడిని జయించడం ఎలాగో చెప్పడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి టేలి మానస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ రానున్న పరీక్షలలో భయాన్ని విడిచి ఆత్మస్థైర్యంతో ముందుకు ఎలా వెళ్ళాలి, మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, పట్టుదలతో చదివితే విద్యార్థులు విజయం సాధిస్తారని, ఖచ్చితమైన ప్రణాళిక వేసుకొని చదివితే తప్పకుండా పరీక్షలలో ఉత్తీర్ణులౌతారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుతూ, రాస్తూ ఉంటే తప్పకుండా పరీక్షలలో విజయం పొందుతారని కౌన్సిలర్ ఇనుములపల్లి జ్యోతి తెలిపారు. అలాగే కళాశాల ప్రధానాచార్యులు కోట ఉష మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండి, చదువును శ్రద్ధగా చదివితే తప్పకుండా పాస్ అవుతారని, విద్యార్థులు మనుసు పెట్టి పట్టుదలతో కష్టపడి చదివితే ఎటువంటి భయాలు లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుతోనే మంథని ప్రాంతం అభివృద్ధి

**- శ్రీధర్ బాబును సత్కరించిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముందుగా పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతానికి ఎనలేని నిధులు తీసుకువస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మంథని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ పరిశీలించిన జిల్లా ,రాష్ట్ర అధికారులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మంథని లో జరుగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ తరగతులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు పరిశీలించారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్ ఇంటర్ మంచి అవకాశమని వినియోగించుకొని ఉన్నత చదువులు జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సెలవు రోజులలో జరుగుతున్న తరగతులను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. తరగతులకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంతుల కుమార్, పోచయ్య ,కేశవులు , విజయ కుమార్ పాల్గొన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ( ప్రశ్న న్యూస్)** క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భ సంచిలో పెద్ద గడ్డలతో బాధ పడిందని, ప్రభుత్వ ఆసుపత్రి కు స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయగా జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణ లో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి దాదాపు కేజీ నర యూటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా 2 గడ్డలు, గర్భ సంచిని తొలగించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు

## ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు : ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి



**మేడ్చల్(ప్రశ్న న్యూస్)** ప్రమాదాలకు గురై 2024వ సంవత్సరంలో మధ్య వయసు వారే అధికంగా మృతి చెందారని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి కె.వెంకటరెడ్డి అన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి వెంకటరెడ్డి మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో మొత్తం 113 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. వాహనదారులు వ్యతిరేక దిశలో ప్రయాణించకుండా మేడ్చల్ జాతీయ రహదారిపై యూటర్న్ లను పెంచామని ఏసిపి చెప్పారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై 70కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఘోర రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారిలో మధ్య వయసు వారే అధికమని, వారిపైన ఆధారపడి కుటుంబీకులు ఉంటారని కుటుంబంలో ఓ వ్యక్తి మృతి చెందితే కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి వాహనదారులకు సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించిన వారిపై అలాగే వ్యతిరేక దిశలో వాహనం నడిపిన ఘటనలపై 32 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని చెప్పారు. జాతీయ రహదారిపై 7 బ్లాక్ స్పాట్లు ఉండగా వాటిని 5 కు తగ్గించామని పేర్కొన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటించాలని ఎసిపి వెంకట్రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



**కూకట్ పల్లి( ప్రశ్న న్యూస్)** కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని పాల్గొనగా మొదటి బహుమతి ఆర్ దీపిక (5000 రూపాయలు నగదు) రెండవ బహుమతి డి శిరీష (4000 రూపాయలనగదు )హెచ్ రేణుక మూడో బహుమతి (3000 రూపాయల నగదు) జి రాజేశ్వరి నాలుగో బహుమతి (2000 రూపాయలనగదు)బి. లక్ష్మి ఐదవ బహుమతి (1000 రూపాయల నగదు) గెలుపొందగా,పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది.అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు పాల్గొన్న వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మగ్ధూమ్,నజీర్ , దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది -మేయర్

**బాలానగర్ డివిజన్ కు త్వరలో కొత్త శోభ-యుగంధర్ రెడ్డి**



**కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరం అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యుగంధర్ రెడ్డి తో కలిసి పరిశీలించి, మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్,సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్,పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్,ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్,బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్,ముక్తార్ అహ్మద్,కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్,రవిగౌడ్,బి ఎస్ ఎస్ ఎన్ కుమార్,సదాగౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాగితాల్లోనే సకల సౌకర్యాలు

## ఫుల్ భౌతికంగా మౌలిక సౌకర్యాలు నిల్

- నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల నిర్వహణ
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లాధ్యక్షులు : బత్తుల మహేందర్ యాదవ్



**వేములవాడ(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ విద్యార్థుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ వేములవాడ మండల విద్యాధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్, హంసిని డిజి హై స్కూల్,శ్రీ చైతన్య హై స్కూల్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రుల వారి పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం "విద్య"ను అందించాలనే ఆశ నే సదరు ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు అదునుగా చేసుకొని విద్యా సంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని నిబంధనలను అతిక్రమించి ఫీజుల పేరిట అధిక సొమ్మును వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని, కాగితాలలో(పేపర్లు/డాక్యుమెంట్లు)మాత్రమే అన్ని మౌళిక సౌకర్యాలు(విశాల క్రీడా మైదానం,ఫైర్ సేఫ్టీ,మరుగుదొడ్లు, ఆహ్లాదకరమైన తరగతి గదులు,మొదలగునవి)ఉంటాయి. భౌతికంగా మాత్రం ఎలాంటి మౌళిక సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ర్యాంకులు/మెరిట్/ట్యూషన్ పేరిట విద్యార్థులపై భారాన్ని వేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న "కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్","హంసిని డిజి హై స్కూల్","శ్రీ చైతన్య హై స్కూల్"ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వహణపై మండల విద్యాధికారి క్షేత్ర స్థాయిలో సమగ్రమైన విచారణ జరిపి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ కోరారు.

## మా భూమి ఎవరు లాక్కోలేదు

**- స్వయం హోమ్స్ యజమాని**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** ఆలేరు మండలం కొలనుపాక లోని తమ వెంచర్ కి సంబంధించిన భూమిని ఓ ప్రజాప్రతినిది బెదిరించి లాక్కున్నాడని తప్పుడు కథనం ప్రచురించారని రియల్టర్ జంగయ్య యాదవ్,సంతోష్ కుమార్ లోయ ఖండించారు.నా ప్రెస్ మీట్ పై ఎవ్వరి ప్రమేయం లేదు, ఎవ్వరి బలవంతం లేదని వెల్లడించారు.యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నాను నా వ్యాపారం తో ఎవ్వరిని మోసం చేయలేదు నా వల్ల ఎవ్వరు మోసపోరు అని జంగయ్య యాదవ్ పేర్కొన్నారు.నాకు నా భాగస్వాముల మధ్య లావాదేవిలలో చిన్న వివాదం ఉన్నది వాస్తవం కానీ ఏ ఎమ్మెల్యే కానీ, ఏ ఎమ్మెల్యే అనుచరులకు గాని ఈ ఇష్యూ కు సంబంధం లేదని తెలిపారు.

## ప్రభుత్వ కాలేజీలో కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి,బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలు, ఎక్కువగా చదువు కునే ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరగడమే కాకుండా జూనియర్ కళాశాలలు మంచి పురోగతిని సాధిస్తాయి నిరుపేద విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా చదువు మీద పట్టు సాధిస్తారని ప్రభుత్వ కళాశాలలో నిరుపేద విద్యార్థులు ఎక్కువగా చదువుకుంటారని ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించి మధ్యాహ్న భోజన పథకాన్ని కాలేజీలో కూడా అమలుపరచాలని అన్నారు. వెంటనే ప్రభుత్వం చోరవతీసుకొని ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విఘ్నప్తి చేస్తున్నాము అని తెలంగాణ బిసి లెక్చరర్ సంఘం రాష్ట్ర ప్రదానకార్యదర్శి మామిడి విట్టల్ తెలియజేసారు.

## మెకానిక్ షాప్ లో బైకులు చోరీ




**డిచ్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలంలోని ఘన్పూర్ రైల్వే ట్రాక్ దగ్గరలో గల శ్రీ వెంకటేశ్వర టూ వీలర్స్ బైక్ మెకానిక్ షాప్ లో దొంగతనం జరిగింది. ఇందులో రాత్రి గుర్తుతెలియని దొంగలు రెండు పల్సర్ బైక్ లని దొంగిలించారు.ప్రొద్దున్నే సాయికుమార్ బైక్ మెకానిక్ షాప్ దగ్గరికి వచ్చి చూడగానే షాప్ లో గల రెండు టూ వీలర్ లను దొంగతనం చేయడం జరిగింది. బైక్ రిపేర్ షాప్ లో పనిచేసే సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు డిచ్పల్లి పోలీసులు తెలిపారు.

